చేవెళ్ల నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ

- నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ. 169 కోట్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం
- మల్కాపూర్‌లో ఎంపి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ ఎంఎల్ఎ
- రోడ్ల నిర్మాణానికి కేంద్రం అత్యధిక నిధులను కేటాయిస్తోంది.
- అధికారం వచ్చి రెండేళ్లవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పనులను కూడా చేపట్టలేదు.
- చేవెళ్ల మాజీ ఎంఎల్ఎ రత్నం.

మన తెలంగాణ/ చేవెళ్ల : చేవెళ్ల ఎంపి నిధుల మంజూరుతో చేవెళ్ల నియోజకవర్గం లోని ఆయా గ్రామాల రోడ్లకు మహార్ధశ పట్టనుందని చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కేటాయించిన ఎంపి నిధులు రూ.5 లక్షలతో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో రోడ్ల పరిస్థితి మరి దారుణంగా తయారైందని తెలిపారు. గ్రామాలలో నూతన రోడ్ల నిర్మాణానికి గాను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి చొరవ తీసుకొని నూతన రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. మొయినాబాద్ మండల పరిధిలోని చందా నగర్ మీదుగా వెంకటా పూర్ 16 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి గాను రూ. 60 కోట్ల నిధులు, హిమాయత్ నగర్ నుంచి తంగడపల్లి వరకు 11.20 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి రూ. 35 కోట్లు, పూడూరు మండలం చిట్టెంపల్లి నుంచి కౌకుంట్ల వరకు 7.9 కిలోమీటర్ల నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు, చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామం నుంచి వయా ఆలూరు మీదుగా శంకర్ పల్లి వరకు సుమారు 14 కిలోమీటర్లు మేర డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 52 కోట్ల నిధులను సిఆర్ఐఎఫ్ గ్రాండ్ కింద చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి నిధులను మంజూరు చేయించారని వెల్లడించారు. గ్రామీణ ప్రాంత రోడ్లకు మహార్దశ పట్టణం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రోడ్ల నిర్మాణానికి అత్యధిక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను తామే మంజూరు చేశామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అని విమర్శించారు. చేవెళ్ల నియోజకవర్గంలో గత రెండేళ్ల నుంచి ఒక్క రోడ్డు నుకూడా ప్రభుత్వం నిర్మించలేక పోయిందన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని వివరించారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవేవీ పట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్ వల్లి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు గుండన్నగారి వెంకట్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్, సీనియర్ బిజెపి నాయకులు ఆలూరు కృష్ణ, ఆంజనేయులు గౌడ్, దేవుని శర్వలింగం, సామ మాణిక్య రెడ్డి, నాయకులు సత్యనారాయణ, జయశంకర్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, సామ కృష్ణారెడ్డి, కేసారం నాగరాజ్ గౌడ్, జయసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

హాస్టల్ గదిలో ఉరివేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

మన తెలంగాణ / ఘట్‌కేసర్ : హాస్టల్ గదిలో ఓ డిప్లొమా విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్య పేట జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని (17) ఎదులాబాద్ పరిధిలోని ఓ వసతి గృహంలో ఉంటూ సమీపంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం కళాశాలకు వెళ్ళకుండా తన గదిలో ఉండిపోయిందని, సాయంత్రం తిరిగి వచ్చి పిలిచినప్పటికి పలకక పోవడంతో గది తలుపులు పగులగొట్టి చూడగా ఉరివేసుకొని ఉండడంతో వెంటనే ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని స్థానికులు, విద్యార్థులు వా పోయారు. మృతిగల కారణాలు తెలియరాలేదని, మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నామోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు**

సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013. సంప్రదించు నెం. (022) 66069383

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీస్ ఇప్పటికే జారీచేయబడిన దాని ప్రకారం రూల్స్‌లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మరియు చట్టం క్రింద **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (TCHFL)**, యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు ఇచ్చిన తేదీ నుండి 60 రోజులలోగా రుణగ్రహీత(ల)/సహ-రుణగ్రహీత(ల)/హామీదారు(ల)ను (వీరందరు సింగులర్‌గా లేదా కలిసి "ఒబ్లిజర్" గా రెఫరెన్సబడును)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) ను సంబంధిత డిమాండ్ నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరారు. సదరు నోటీసుల యొక్క కాపీలు రిజిస్టర్డ్ పోస్ట్ A.D. ద్వారా పంపబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద లభ్యమై మరియు సదరు ఒబ్లిజర్(లు)/ చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల) వారికి అవసరమైతే సంబంధిత కాపీని దిగువ సంతకందారు నుండి ఏ పనిరోజునైనా సాధారణ కార్యాలయ పనివేళలలో పొందవచ్చును.

పైన తెలిపినదానికి సంబంధించి మరోసారి ఈ నోటీసుద్వారా తెలియజేయునది ఏమనగా సదరు ఒబ్లిజర్(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) సంబంధిత నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా వారిపేర్లకు ఎదురుగా దిగువ పేర్కొన్న మొత్తాన్ని సదరు ఒబ్లిజర్(ల)కి అమలుచేయబడిన రుణ ఒప్పందం మరియు ఇతర డాక్యుమెంట్లు/రికార్డుల్లో ఏమైనా ఉంటే వాటితో చదవబడుతూ చెల్లించు తేదీ వరకు మరియు/లేదా వసూలు అయ్యే తేదీ వరకు దిగువ కాలం (డి) లో పేర్కొన్న సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధంగా తదుపరి వడ్డీతోపాటు TCHFL కు చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణం తిరిగి చెల్లింపునకు సెక్యూరిటీగా దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/లను వరుసగా సదరు ఒబ్లిజర్(ల)చే TCHFL కు తనఖా పెట్టడం జరిగింది.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	ఒబ్లిజర్(ల)/చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (ల) పేరు	దిగువ తెలిపిన తేదీ నాటికి* రావాల్సిన పూర్తి బకాయి మొత్తాలు (రూ.)	డిమాండ్ నోటీస్ తేదీ మరియు ఎన్‌పిఎ తేదీ
1.	TCHHL08470000100127050 & TCHIN08470000100128616	శ్రీ యెర్రబాబు (రుణగ్రహీత) శ్రీ యెర్ర చిన్న రాజయ్య (సహ రుణగ్రహీత)	18.09.2025 నాటికి రూ. 11,40,118/- (రూపాయలు పదకొండు లక్షల నలభై వేల నూట పద్దెనిమిది మాత్రమే)	18.09.2025 & 03.08.2025

సెక్యూర్డ్ ఆస్తులు / స్థిరాస్తులు / తనఖాపెట్టిన ఆస్తులు : రిజిస్ట్రర్ సేల్ డీడ్ నం. 3057/2018 ప్రకారం యెర్రబాబు పేరున కలిగి యుండి తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, హరిజన వాడ నార్సింగి గ్రామం & మండలంలోగల సర్వే నం. 754/ఎలో బ్లాక్ నం. 11లో ఉన్న భూమి ఆస్తిలో 180 చ.గ.ల విస్తీర్ణం ఖాళీ స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు: యెర్రపెద్ద రాజయ్య ఇల్లు, పడమర: కందారి బాలరాజు ఖాళీ స్థలం, ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు. దక్షిణం: జోగు రుబెన్ ఇల్లు.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	ఒబ్లిజర్(ల)/చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (ల) పేరు	దిగువ తెలిపిన తేదీ నాటికి* రావాల్సిన పూర్తి బకాయి మొత్తాలు (రూ.)	డిమాండ్ నోటీస్ తేదీ మరియు ఎన్‌పిఎ తేదీ
2.	9167369	శ్రీ శ్రీనివాస్ జగ్గలు (రుణగ్రహీత) & జె.పద్మ (సహ రుణగ్రహీత)	15.09.2025 నాటికి రూ.1,41,352/- (రూపాయలు ఒక లక్ష నలభై ఒక వెయ్య మూడు వందల యాభై రెండు మాత్రమే)	15.09.2025 & 07.09.2025

సెక్యూర్డ్ ఆస్తులు / స్థిరాస్తులు / తనఖాపెట్టిన ఆస్తులు : రంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్ ఎల్.బి. నగర్, రంగారెడ్డి, (ఆస్ట్) జిల్లా, బడంగ్‌పేట్ నగర పంచాయతి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం బడంగ్‌పేట్ గ్రామంలో గల సర్వే నం. 144 మరియు 143 భాగములో ప్లాట్ నం. 88పై ఆర్సిసి 750 చ.అ.లు. ఫ్లింత్ ఏరియా కిలిగి, 120 చ.గ.లు లేదా 100.33 చ.మీ.ల విస్తీర్ణం ఇం.నం. 14-88 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 87, దక్షిణం: ప్లాట్ నం. 89, తూర్పు: ప్లాట్ నం. 95 పడమర: 25' వెడల్పు రోడ్డు.

* పైన తెలిపిన తేదీ గల సంబంధిత డిమాండ్ నోటీస్‌లలో మరింత వివరంగా పేర్కొన్న విధంగా రేటు వంతున అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా వసూలు అయిన తేదీ వరకు ఖర్చులేసిన అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొదలైన వాటితో చెల్లించవలెను. ఒకవేళ సదరు ఒబ్లిజర్(లు) పైన తెలిపిన విధంగా TCHFLకు చెల్లించడంలో విఫలమైతే సదరు ఒబ్లిజర్(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) వ్యయాలు మరియు పరిణామాలపై పూర్తి రిస్క్‌పై వర్తించు రూల్స్ మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(ల)/స్థిరాస్తి(ల)పై TCHFL వారు ముందుకు సాగుతారు. TCHFL యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(ల)/ స్థిరాస్తి(ల)ను బదిలీ చేయుట నుండి సదరు చట్టం క్రింద సదరు ఒబ్లిజర్(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల)లు నిషేధించబడినారు. చట్టంలోని నిబంధనలు మరియు అందులో చేయబడిన రూల్స్‌ను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించిన ఏ వ్యక్తికి అయినా చట్టం క్రింద తెలిపిన విధంగా కారాగార శిక్ష విధించబడును మరియు/లేదా జరిమానాకు బాధ్యులు అవుతారు.

ప్రదేశం: తెలంగాణ, తేది: 20.09.2025,
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

OMKARA ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED

ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL)

నమోదిత కార్యాలయం: నం. 9, ఎం.పి. నగర్, ఫస్ట్ స్ట్రీట్, కొంగు నగర్, ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607.
కార్పొరేట్ కార్యాలయం: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కెల్కర్ మార్గ్, ఆర్.జె. గడ్కరి చౌక్, దాదర్ వెస్ట్, ముంబయి-400028. టెలి.: 022-69231111. CIN : U67100TZ2014PTC020363

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల మరియు చరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనము చేసుకున్నారు. దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత(లు), హామీదారులు/ తనఖాదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL)కు బకాయి ఉన్న మొత్తాలు (దిగువ పట్టికలో తెలిపినవి) వసూలు చేసుకొనుటకు ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" మరియు ఎటువంటి రికోర్స్ లేని ప్రాతిపదికన విక్రయించబడును. సంబంధిత ఆస్తి కోసం రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తేది: 05.11.2019న ఇండియా రిసర్జన్స్ ARC ట్రస్ట్-2 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇండియా రిసర్జన్స్ ARC ప్రైవేట్ లిమిటెడ్ (IRAPL) కు దిగువ తెలిపిన రుణగ్రహీతల బకాయిలను రిలీగేర్ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్ (అసలు అప్పుదారు) వారు అప్పగించారు. తదుపరి, 16.08.2024 తేదీ గల సెక్యూరిటీ రిసీప్ట్ పర్చేస్ అగ్రిమెంట్ ప్రకారం IRAPL స్థానంలో సదరు ట్రస్ట్ యొక్క ట్రస్టీగా OARPL ఏర్పడినది. మరియు సెక్యూరిటీ అమలు చేయుటకు మరియు బకాయిలు రాబట్టుకొనుటకు అస్సైనర్‌గా మరియు అధికారాలు కలిగి ఇప్పుడు ప్రవేశిస్తున్నారు.

లాట్ 1

రుణగ్రహీతలు	సయ్యద్ ముహమ్మద్ ఓమర్, (రుణగ్రహీత), ఫహీమ్ బాను (సహ-రుణగ్రహీత/తనఖాదారు)
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది	27.08.2020
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత తేది	09.12.2021
31.07.2025 నాటికి బకాయిలు	INR 2,33,92,574/- (ఇండియన్ రూపాయలు రెండు కోట్ల ముప్పై మూడు లక్షల తొంభై రెండు వేల ఐదు వందల డెబ్బై నాలుగు మాత్రమే)
ఆస్తి వివరణ	తెలంగాణ, హైదరాబాద్, టోలిచౌకి, సాలర్‌జంగ్ కాలనీలో గల 66.7 చ.గ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో కలిపి 2400 చ.అ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.9-4-86/52/1ఎ గల ఆవరణ 2వ అంతస్తు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం (రోడ్డు వైపు), దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: ఖాళీ ప్రదేశం (రోడ్డు వైపు)
రిజర్వు ధర	INR 1,09,80,000/- (రూపాయలు ఒక కోటి తొమ్మిది లక్షల ఎనభై వేలు మాత్రమే)
బయానా (ఇఎండి)	INR 10,98,000/- (రూపాయలు పది లక్షల తొంభై ఎనిమిది వేలు మాత్రమే)
కనీస బిడ్ పెంపుదల	INR 1,09,800/- (రూపాయలు ఒక లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందలు మాత్రమే)
తనిఖీ తేది / సమయం	7 అక్టోబర్ 2025 (మ. 2 గం.ల నుండి సా. 5 గం.ల వరకు)
బిడ్ దాఖలు మరియు బయానా చెల్లించుటకు ఆఖరు తేది	14.10.2025 న సా. 5:00 గం.ల వరకు
ఇ-వేలం తేది & సమయం	15.10.2025 న ఉ. 11:00 గం.ల నుండి మ. 12:00 గం.ల వరకు

బ్యాంక్ ఖాతా వివరాలు	బ్యాంక్ పేరు	ఖాతాదారు పేరు	బ్యాంక్ ఖాతా నెంబర్	IFSC కోడ్
	HDFC బ్యాంక్ లిమిటెడ్	ఇండియా రిసర్జన్స్ ARC ట్రస్ట్ II	57500000340699	HDFC0000060

తెలిసినంత వరకు ఏవైనా రుణములు	లేవు

వేలం యొక్క నియమ & నిబంధనలు :

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు http://omkaraarc.com/auction.php మరియు / లేదా https://www.auctionbazaar.com/ లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయగలరు. వేలాన్ని OARPL ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. బిడ్డు దాఖలుకు ఆఖరు తేది (ఆన్‌లైన్ అదే విధంగా హార్డ్ కాపీలో) పైన ఇచ్చిన తేదీ మరియు సమయం ప్రకారం ఉంటుంది. బయానా దాఖలు చేసిన కాగోరు బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుటలో సహాయాన్ని కోరవచ్చు, ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ మొదలగు వాటిపై డాటా అప్‌లోడింగ్, బిడ్డు దాఖలు చేయుట, శిక్షణ కోసం ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. ARCA EMART Pvt.Ltd.", సపోర్టు లాండ్ లైన్ నెం. / మొబైల్ నెం. : 8370969696, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : contact@auctionbazaar.com / support@auctionbazaar.com, సంప్రదించు వ్యక్తి శ్రీమతి ఎం. కిరణ్మాయి, మొబైల్ నెం. 7997043999, ఇ-మెయిల్: kiran@auctionbazaar.com ను సంప్రదించవచ్చును. మరియు ఏదైనా ఆస్తి సంబంధిత విచారణ కోసం అధీకృత అధికారి శ్రీ హర్షవర్ధన్ కదం (మొ.: 9819058003), మెయిల్ : harshwardhan.kadam@omkaraarc.com ను సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) తో చదువబడుతూ రూల్ 9(1) క్రింద అమ్మకం కొరకు చట్టబద్ధమైన నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)తో చదువబడుతూ రూల్ 9(1) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 2002లోని నిబంధనల ప్రకారం వడ్డీ, ఖర్చులు, వ్యయాలతోపాటు పైన తెలిపిన విధంగా రావలసిన బకాయిలను చెల్లించడం ద్వారా వారు కొరుకుంటే ఆస్తులను విడిపించుకోమని సంహతోపాటు పైన తెలిపిన తేది మరియు సమయానికి బహిరంగ వేలం ద్వారా అమ్మకం నిర్వహణ గురించి వారికి తెలియజేస్తూ, ఈ నోటీసును రుణగ్రహీతకు పదిహేను (15) రోజుల చట్టబద్ధమైన నోటీసుగా పరిగణించవలసిందిగా కోరడమైనది. చెల్లించుటలో విఫలమైతే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో 8(5) క్రింద నిర్దేశించిన విధంగా ఏవైనా ఇతర విధానలద్వారా అధికృత అధికారి/ సెక్యూరిటీ క్రెడిటార్ యొక్క విచక్షణ అధికార మేరకు ఆస్తి విక్రయించబడుతుంది. కాగోరు బిడ్డర్లు ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 29ఎ క్రింద డిక్లరేషన్ ఇచ్చి పాటించగలరు.

తేది: 19.09.2025,
ప్రదేశం: ముంబయి
సం/- అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, (ఇండియా రిసర్జన్స్ ARC ట్రస్ట్-2 యొక్క ట్రస్టీగా హోదాలో వ్యవహరిస్తూ)

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి

ఇసుక అడ్డంకులు

- వెంటాడుతున్న అక్రమ ఇసుక రవాణా
- ప్రభుత్వం అనుమతి ఇచ్చినా సరఫరాకు అడ్డంకులు
- ఆందోళనలో లబ్ధిదారులు

మన తెలంగాణ/తాండూర్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఇసుక అడ్డంకులు ఎదురవుతున్నాయి. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం జిల్లాలోని తాండూరు నియోజకవర్గం యాలాల నుండి సరఫరా చేసుకోవాలని అనుమతులు జారీ చేసిన. ఇసుక అందుబాటులో ఉన్న గ్రామస్తుల. తో పాటు ఇసుక అక్రమ రవాణా దారులు అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఏఈ అనుమతి కోసం తాసిల్దార్‌కు రెఫర్ చేసిన అక్కడున్న అక్రమ రవాణా దారులు. మా గ్రామం నుండి మేమే ఇసుక తోలుతాం. లబ్ధిదారులు ఎంత దూరం నుంచి వచ్చిన సరే వాళ్ల వాహనంలో నింపనివ్వం అని ముక్కు సూటిగా చెప్పేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఒక ట్రాక్టర్ వెయ్యి రూపాయల చొప్పున కిరాయి ఇచ్చి. 8. ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ఉన్నా గాని రమ ఇసుక రవాణా దారులు వారి నిర్ణయాన్ని మార్చుకోవడం లేదు. అయినా మీ ట్రాక్టర్లతో సరపర చేసిన పర్వాలేదని లబ్ధిదారులు చెప్పిన. ఇక్కడ అనుమతి తీసుకొని రూ 600కు ఇసుక లోడ్ చేసుకొని 6 వేలకు పైగా అమ్ముకొని డబ్బులు సంపాదిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు 8 ట్రాక్టర్ల ఇసుక కొనాలంటే రూ 50, వేలు వెచ్చించవలసి వస్తుంది. ప్రభుత్వం మాత్రం ఇసుక కోసం ట్రాక్టర్ కిరాయి కోసం. రూ.8. వేలు చెల్లిస్తుంది. అంటే ఒక లబ్ధిదారుడు 40 వేలకు పైగా ఖర్చు పెట్టుకున్న వలసి వస్తుంది. ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఇల్లు నిర్మించుకున్న సుమారు 10 లక్షల ఖర్చు అవుతుంది. అందులోనూ ఇసుక మరింత అదనపు ఖర్చు అవుతుంది. తాండూరు నియోజకవర్గంలో వాగుల్లో నీళ్లు ఉన్నందున ఈ యాలాల నుండి అనుమతి ఇచ్చిన ఇసుక దొరకడం లేదని. లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాలాల మండలం. గోవిందా పూర్. బెన్నూర్. కోకట్. గ్రామాలకు చెందిన అక్రమ ఇసుక రవాణా దారులు అడ్డంకులు సృష్టిస్తూ లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఈ విషయం. స్థానిక తహసిల్దార్ కు లబ్ధిదారులు విన్నవించిన గ్రామస్తులు కొట్టనివ్వకుంటే మేము ఏమి చేయలేమని సమాధానమిచ్చి చేతులెత్తేస్తున్నారు. అధికారులు స్పందించి ఇల్లు నిర్మించుకుంటున్న ప్రతి లబ్ధిదారుకు ఇసుక అందేలా చర్యలు తీసుకుంటే లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... ఇల్లు మొదలు పెట్టి మూడు నెలలు గడుస్తుంది.. లబ్ధిదారు. చంద్రమ్మ.. ఇందిరమ్మ ఇల్లు మొదలుపెట్టి మూడు నెలలు గడుస్తున్న. అందుబాటులో ఇసుక లేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం బేస్ మెట్ చేసిన నెలలోపు బిల్లు చెల్లించారు. మళ్లీ పని చేద్దామంటే ఇసుక అందుబాటులో లేదు. ఇసుక అనుమతి కోసం యాలాల మండలానికి అనుమతి పత్రం అందజేసిన. అక్కడ లెటర్ ఇవ్వకుండా. కార్యాలయం చుట్టూ తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి. అంతేకాకుండా సంబంధిత గ్రామాల ప్రజలు ఇసుకకు ఎలాంటి ఆటంకం కలిగియ్యకున్న. అక్కడున్న అక్రమ ఇసుక రవాణా దారులు అడ్డంకులు సృష్టిస్తూ ఇసుక సరఫరకు అడ్డుపడుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న ప్రతి గ్రామాల్లో ట్రాక్టర్లు కలిగి ఉన్నారు . ఉన్న గ్రామాల ప్రజలకు హనుమతి ఇవ్వాలి. గ్రామాల్లో ఉంటున్న వారు ఇసుక తెస్తే మాకు కిరాయి తక్కువ అవుతుంది. అక్రమ రవాణా దారులు ఒక ట్రాక్టర్ అనుమతి ఉన్నా గానీ 6000 నుండి 7000. అమ్ముతున్నారు. దీంతో అదనపు ఖర్చు 50,000 వేసుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వం అధికారులు స్పందించి. లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు.

ముంపు ప్రాంతాలలో ఎంపి ఈటల పర్యటన

మన తెలంగాణ/శామీర్‌పేట : తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ముంపు ప్రాంతాలను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ శుక్రవారం పర్యటించారు. శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ లోని చెరువులు, కుంటలు పొంగి గత నాలుగు రోజుల నుంచి కాలనీలో వరద నీరు పాడుతున్నాయి. సమాచారం తెలుసుకున్న మ ల్కాజ్గి